క్లుప్తంగా

రేపు ఆర్‌బీకే, వైఎస్‌ఆర్ క్లినిక్ భవనాలు ప్రారంభం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల, కుక్కంబాకం, తలారివెట్టు గ్రామాల్లో ఆర్‌బీకే భవనాలను, తలారివెట్టులో వైఎస్‌ఆర్ క్లినిక్ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారని వైఎస్‌ఆర్ సీపీ మండల కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం..ఆంధ్ర క్రీడా పరికరాలను పంపిణీ చేస్తారని, తప్పక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, హాజరు కావాలని కోరారు.

భక్తులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని పీవీ రోడ్డులో వెలసిన అంకాలమ్మ ఆలయం వద్ద మంగళవారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రతి అమావాస్య నాడు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు, ఉమేష్‌రావు, క్రాంతికుమార్, డాక్టర్ కృపానిధి, ఉపేంద్రరెడ్డి, రాఘవేంద్ర, సావిత్రిబాయి, మాధవ, సాయి, సుశీల, బాబు, వినీత్‌రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు తెలుగు ప్రశ్నావళి



స్టడీ మెటీరియల్ చూపుతున్న విద్యార్థులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కల్లివెట్టు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వల్పంగా మారిన తెలుగు ప్రశ్నా పత్రం ఆధారంగా రూపొందించిన తెలుగు ప్రశ్నావళి స్టడీ మెటీరియల్‌ను తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం సామర్థ్యాల ఆధారంగా తెలుగు ప్రశ్నావళి ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను విషయ నిపుణులైన డాక్టర్ నెమిలేటి కిట్టన్న, విద్వాన్ గండుపల్లి గోవిందయ్యలతో కలసి రూపొందించామని తెలిపారు. ప్రశ్నావళి అన్ని స్థాయిల విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సత్యవేడు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు ముని ప్రతాప్ కోరారు. మంగళవారం రాజుల కండ్రిగ, ఏఎంపురం, పంచాయతీల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు సర్పంచులు ఎస్.సుజాత, ఎం.శిరీష అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం, ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్, విద్య, ప్రధానమంత్రి పౌష్టికాహారం తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మునికృష్ణయ్య, మండల కార్యదర్శి వై.మురళి, సెక్రటరీలు రామమూర్తి, కుముద, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రసాదాలు పంపిణీ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నది తీరంలో మంగళవారం నదీ హారతులు కార్యక్రమం వైభవంగా జరిగింది. అక్కడికి విచ్చేసిన భక్తులకు సత్యవ్రత భాస్కరక్షేత్ర అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు రామచంద్రయ్య జ్ఞాపకార్థం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు గరికపాటి రమేష్‌బాబు, సభ్యులు మద్దు వాసుయాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

వేదోక్తంగా సహస్ర శంఖాభిషేకం



కలశాలను తీసుకెళ్తున్న వేదపండితులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం వేదోక్తంగా సహస్ర కలశాభిషేకం జరిగింది. ముందుగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మొదటి కాలాభిషేకం, 6.30 గంటలకు మొదటి కాల నైవేద్యం, 7.30 గంటలకు రెండవ కాలాభిషేకం, 8 గంటలకు రెండవ కాల నైవేద్యం 11 నుంచి 12 గంటల వరకు మూడవ కాల సహస్ర శంఖాభిషేకం, 1 గంటకు తిరుప్పావడ ఉత్సవం జరిగింది. ఈ పూజలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈఓ రామారావు, పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న అర్చకులు

సోషల్ మీడియా మరింత చురుగ్గా పనిచేయాలి



సత్యవేడు.. సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



హాజరైన సోషల్ మీడియా సభ్యులు

సత్యవేడు: ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ సోషల్ మీడియా విభాగం మరింత చురుగ్గా పనిచేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. మంగళవారం స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో వైఎస్‌ఆర్ సీపీ సోషల్‌మీడియా నియోజవర్గ స్థాయిలో ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తనదైన శైలిలో పాలనా సంస్కరణలు చేపట్టారన్నారు. 26 జిల్లాలను ఏర్పాటు చేసి సచివాలయం వలంటీర్ వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన, సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించే క్రమంలో పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలు ద్వారా నేరుగా ఆర్థిక సాయం చేస్తున్నారని తెలిపారు. తన సుపరిపాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పెద్ద పీట వేశారన్నారు. మహిళా సాధికారత ద్వారా ప్రతి కుటుంబాని ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. వాట్సాప్‌లోనే కాకుండా ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగాంలలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను తెలియజేయాలన్నారు. రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, వేలూరు రాకేష్, జిల్లా కోకన్వీనర్ నాగేశ్వర్, నియోజకవర్గ కన్వీనర్ శ్యాంప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్లు శోభన్, ఈశ్వర్, ప్రసాద్, వైఎస్‌ఆర్ సీపీ జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్ రెడ్డి, నాగలాపురం మండల కన్వీనర్లు అపరంజిరాజు, తిరుపతి రాజు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరాజుకు డిప్యూటీ సీఎం నివాళి



పిచ్చాటూరు: అనారోగ్యంతో మరణించిన వైఎస్‌ఆర్ సీపీ నేత ముప్పాళ్ల వెంకటరాజు భౌతిక కాయానికి డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి నివాళులర్పించారు. సాయంత్రం 7 గంటలకు ఆయన పిచ్చాటూరుకు చేరుకున్నారు. నివాళులర్పించిన అనంతరం మృతుని భార్య రామలక్ష్మి, కుమారులు శంకర్‌రాజు, మాధవరాజులను పరామర్శించారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఏర్పేడు: ఈ నెల 22న ఏర్పేడులోని నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి రావాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆహ్వానించారు. మంగళవారం శ్రీకాళహస్తిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువలతో సన్మానించారు. ఏర్పేడులో రూ.57 లక్షలతో 11 గదులను నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించినట్లు వివరించారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి



సత్యవేడు: సీడీపీఓ కార్యాలయం వద్ద ఆందోళన

సత్యవేడు: అంగన్‌వాడీలకు వేతనాలు రూ.26 వేలకు పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో సీడీపీఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

సిబ్బంది తప్పు చేస్తే అధికారులదే బాధ్యత



సిబ్బందికి సూచనలిస్తున్న పీడీ శ్రీనివాస్ ప్రసాద్

కేవీబీపురం: ఉపాధిహామీ పథకం ద్వారా వేల మంది పేదవారు ఉపాధి పొందుతున్నారని ఆ వ్యవస్థలో పనిచేస్తున్న సిబ్బంది తప్పు చేస్తే అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సీవీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొసీడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. కొన్ని పనులకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి రూ.40,022 లను రికవరీ చేసి, రూ.29,666 పెనాల్టీ విధించారు. విజిలెన్స్ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి, అంబుడ్స్‌మన్ రాస్‌రాయల్ నాయుడు, ఎంపీడీఓ రామచంద్ర, ఏపీఓ కుమారస్వామి, వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి తోడ్పడేలా ఉపాధి పనులు

ఏర్పేడు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాభివృద్ధికి తోడ్పడే పనులను చేపట్టాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని బండారుపల్లి పంచాయతీ పరిధిలో ఉపాధిహామీలో జరుగుతున్న పంటకాలువ పనులను తనిఖీ చేశారు. కూలీల మస్టర్లు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించడం ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెరుగుతాయని సూచించారు. పనుల్లో కూలీలకు రూ.272 రోజుకు వేతనం వచ్చే విధంగా కొలతలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ దేవరి, సాంకేతిక సహాయకుడు రవీంద్రుడు, క్షేత్ర సహాయకుడు వెంకటేష్, కూలీలు పాల్గొన్నారు.

నేడు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

నారాయణవనం: క్యాన్సర్‌పై అవగాహన సదస్సును, ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను బుధవారం టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్‌ఆర్ క్రాంతి పథం మండల ఏపీఎం మమత తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తిరుపతిలోని టాటా వారి స్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రత్యేక నిపుణులతో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 నుండి 60 సంవత్సరాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మమత కోరారు.

ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన



ఆర్టీసీ డిపో ఎదుట ఎన్‌ఎంయూ ఆందోళన

సత్యవేడు: డిమాండ్ల సాధన కోసం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య కోరారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సత్యవేడు డిపో గ్యారేజ్ ఎదుట ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ నుంచి మినహాయింపు చేసి సంస్థలో ఇదివరకు ఉన్న పరిమితిలేని వైద్య సౌకర్యాన్ని కొనసాగించాలని కోరారు. రీజనల్ నాయకులు కె.వెంకటయ్య, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, గ్యారేజ్ అధ్యక్షుడు ఎం.నరేష్, కార్యదర్శి ఎస్.శేఖర్, కేసీ బాలసుబ్రమణ్యం, హరిబాబు, గణేషన్, టి.గోపన్న, బీఎంఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి విద్యార్థినుల ఎంపిక



ఎన్‌సీసీ ఎంపికలో లెఫ్టినెంట్ కల్నల్ అనూజ్ వాద్వ, అజిత్‌కుమార్, రమేష్, హెచ్‌ఎం గిరిప్రకాష్

పిచ్చాటూరు: జెడ్పీ హైస్కూల్‌లో 50 మంది విద్యార్థినులను ఎన్‌సీసీకి ఎంపిక చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం గిరి ప్రకాష్ తెలిపారు. తిరుపతికి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ అనూజ్ వాద్వ, అజిత్‌కుమార్, రమేష్ పర్యవేక్షణలో ఈ ఎంపిక జరిగినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది 8వ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థినులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాల ఎన్‌సీసీ సీటీఓగా మీనాకుమారి, పీఈటీ అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



మాట్లాడుతున్న గవర్ల కృష్ణయ్య

కేవీబీపురం: పేద ప్రజలు ఆర్థిక ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో జనరంజక పాలన అందిస్తున్న యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరొకసారి ఆశీర్వదించాలని వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. మండలంలోని కాత్రపల్లి సచివాలయంలో మంగళవారం రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాల డిజిటల్ బోర్డును ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ మునెమ్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొర్రా మాధవి, నేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, సచివాలయాల మండల కన్వీనర్ శాస్త్రిరాజు, సర్పంచ్ సురేంద్ర, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు డేవిడ్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటరత్నం, రామ్మోహన్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



కార్యదర్శులకు కిట్లను అందిస్తున్న సుమన్‌కుమార్

నారాయణవనం: ఆడుదాం... ఆంధ్రలో పాల్గొనే మండలంలోని యువకుల కోసం స్పోర్ట్స్ కిట్లను జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ అందజేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కిట్లను సచివాలయ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ సంక్షేమంతోపాటు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో యువతలో క్రీడలపై సీఎం జగనన్న ప్రోత్సాహాన్ని నింపుతున్నారని అన్నారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, కో–ఆప్షన్ సభ్యుడు మణిరెడ్డి, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ సీపీ నాయకుడికి ఎమ్మెల్యే నివాళి



పిచ్చాటూరులో వెంకటరాజు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: వైఎస్‌ఆర్ సీపీ నాయకుడు వెంకటరాజు(80) మంగళవారం మధ్యాహ్నం మరణించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సాయంత్రం పిచ్చాటూరు టూటౌన్‌లోని వెంకటరాజు స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య రామలక్ష్మమ్మ, శంకర్‌రాజు, మాధవరాజులను ఎమ్మెల్యే పరామర్శించారు. వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, ఉపాధ్యక్షులు రమేష్ రాజు, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో న్యాయం చేయండి

- అందరికీ భూ పరిహారం అందించండి
- జిల్లా కలెక్టర్‌కు బియ్యపు పవిత్రారెడ్డి విన్నపం



జిల్లా కలెక్టర్‌కు భూపరిహారం జాబితాపై వివరిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

తిరుపతి అర్బన్: నూతన జాతీయ రహదారి ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఇంటి స్థలాలతోపాటు, ఇండ్లు కోల్పోతున్న వారికి భూ పరిహారం అందించడంలో పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని బియ్యపు పవిత్రారెడ్డి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వివరించారు. మంగళవారం ఆమె స్థానిక రైతులతో కలసి కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆమె వివరిస్తూ... జాతీయ రహదారి విస్తరిస్తున్న క్రమంలో రేణిగుంట మండలంలోని కరకంబాడి, సీఆర్‌నగర్ కాలనీకి చెందిన 150 మందికి చెందిన ఇండ్లు, ఇంటి స్థలాలు ప్రభుత్వం తీసుకోనుందని తెలిపారు. వారంతా ఎంతో పేదవారని తెలియజేశారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు...

కరకంబాడి, సీఆర్‌నగర్ గ్రామాలకు చెందిన వారంతా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని సోమవారం కలిసి, తగు న్యాయం చేయాలని విన్నవించారు. ఆయన ఆదేశాల మేరకు రేణిగుంట మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డితోపాటు రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్ మంగళవారం ఆ రెండు గ్రామాలకు చెందిన భూ పరిహారం బాధితులతో కలసి కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను కలెక్టర్‌కు పూర్తి వివరాలను తెలిపారు. తప్పకుండా న్యాయం చేస్తామని కలెక్టర్ వారికి భరోసా కల్పించారు. ఈ మేరకు అక్కడే ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ పెంచల కిషోర్‌కు పలు సూచనలు చేశారు. సర్వే ప్రకారం నివేదికను స్పష్టంగా పరిశీలించి, బాధితులు అందరికి వందశాతం న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ శ్రీకాళహస్తి ఆర్డీవోతోపాటు, రేణిగుంట తహసీల్దార్ నుంచి పరిహారం ఇవ్వాల్సిన జాబితాను తెప్పించుకుని పరిశీలిస్తున్నారు. దీంతో ఆ రెండు గ్రామాలకు చెందిన పరిహార బాధితులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డితోపాటు ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి సేవలపై ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యను చెప్పిన వెంటనే నేరుగా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్‌తో సంప్రదించి తగు న్యాయం చేయాడానికి కృషి చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



రేణిగుంటలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న గంగారి రమేష్, నాయకులు



సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న రమణయ్య యాదవ్, నాయకులు

రేణిగుంట: పేదల సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రేణిగుంట మండల వైఎస్సార్‌సీపీ, అధ్యక్షుడు గంగారి రమేష్ అన్నారు. రేణిగుంట సచివాలయం–5 పరిధిలో మంగళవారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా నిరుపేద, అట్టడుగు వర్గాల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు. నేరుగా గ్రామ వలంటీర్ ఇంటికి వచ్చి పథకాలు తలుపు తట్టి అందిస్తున్న సుపరిపాలనను ఈ ప్రభుత్వ హయాంలోనే చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సొంత నిధులు వెచ్చించి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సుజాత, రేణిగుంట సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు రసూల్, కోఆప్షన్ సభ్యుడు హసన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: పేదల సంక్షేమంతో పాటు సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని వికృతమాలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. అలాగే పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాత్రి పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, నాయకులు గురునాథం, రామయ్య ఆచారి, డిల్లీ, దామోదర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగనన్న కావాలి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు ప్రస్తుతం అందుతున్న ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ శ్రీకాళహస్తి మండల పార్టీ అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరులో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రంగయ్య, చంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, విజయకుమార్, గంగయ్య, సంజీవయ్య, బాషా, అరుణాచలం, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం.. ఆంధ్రాలో సత్తా చాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం



స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం..ఆంధ్రా క్రీడా పోటీల్లో క్రీడాకారులు సత్తాచాటి విజయవంతం చేయాలని ఎంపీడీఓ నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమంపై ఆయన వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, పాఠశాల పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద క్రీడా టోర్నీ ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమాన్ని 43 రోజులపాటు 5 స్థాయిల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆడుదాం..ఆంధ్రా పోటీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఈ నెల 27న సచివాలయాల్లో ప్రారంభం కానుందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలను డిసెంబర్ 15 నుంచి నిర్వహిస్తామని, 15 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనవచ్చనని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ రాజశేఖర్, పీడీలు మస్తాన్, కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

నాగలాపురంలో...

నాగలాపురం: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఎంపీడీఓ పీఎంకే బాబు అధ్యక్షతన ఆడుదాం..ఆంధ్రా అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం.. ఆంధ్ర టోర్నమెంటును విజయవంతం చేయాలని కోరారు. వారి పరిధిలో ఉన్న సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు అపరంజిరాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా, ఎంపీపీ సింధూ శ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ ప్రసన్న కుమార్, నాయకులు ఎస్.ఎం. సురేష్, దేశప్పన్, కులశేఖర్ రెడ్డి, కార్యకర్తలు, ఈశ్వర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ నరసింహారావు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): మండలంలోని శివనాథపురం పంచాయతీ పరిధిలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సురేంద్ర యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకురాలు భూలక్ష్మి, రేఖ, రాజు, మహేష్, మోహన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

బుచ్చినాయుడుకండ్రిగ: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి దివాకర్ హెచ్చరించారు. ఆయన పార్లపల్లిలో మంగళవారం కేంద్రం ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించా రు. ఆయన మాట్లాడు తూ వ్యాధు లు ప్రబల కుండా జాగ్రత్తలు పా టించాలన్నారు. కార్యక్రమంలో సీ హెచ్‌ఓ వేంకటేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.